# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

మే 2, 2013

## బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగు గారి పత్రికా ప్రకటన

సరబ్జిత్ సింగ్ ను హత్య చేయడాన్ని ఒక ప్రణాళిక ప్రకారం తలపెట్టిన కుట్రగా అభివర్ణిస్తూ, బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగు గారు ఇలా అన్నారు ప్రస్తుతానికి పాకిస్తానులో ఉన్న భారత హై కమిషనరును వెనక్కి పిలవాలి.

పాకిస్తానులో భారత వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నందున, భారత ప్రభుత్వం అంతర్జాతీయ వత్తిళ్ళను పెంచాలి, దానికనుగుణంగా మనము వ్యవహరించాలి, అని రాజ్నాథ్ సింగు గారు అన్నారు. సరబ్జిత్ సింగ్ మరణాన్ని దేశ దౌత్యవ్యవహారాల్లో లోపంగా చిత్రీకరిస్తూ రాజ్నాథ్ సింగు గారు ఇలాఅన్నారు, పాకిస్తాను తమ భూమి నుండి ఉత్పన్నమయ్యే ఉగ్రవాద కార్యకలాపాలను ఆపేవరకు, ఆ దేశంతో దౌత్య వ్యవహారాల పరిదిని తగ్గించాలి.

లైన్ అఫ్ కంట్రోల్ వద్ద ఇద్దరు సిరస్చేదంకు గురైన భారత సైనికుల శవాలు కనబడినప్పుడే ప్రభుత్వం గనుక తీవ్ర స్థాయిని అవలంబించి, ఖరాఖండీగా మన నిరసనను తెలిపిఉంటే, ఈ సంఘటన జరిగి ఉండేది కాదు, అని ఆయన అన్నారు.

ఆ సందర్భంలో కూడా భారత హై కమిషనరును వెనక్కి పిలవాలని బీజేపి పిలుపును ఇచ్చింది, కానీ ప్రభుత్వం ఆ పిలుపును పెడచెవిన పెట్టింది. పాకిస్తానుపై వత్తిడిని పెంచెందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటే,

దానివలన ఆ దేశం జైళ్ళలో ఉన్న మిగతా భారతీయులకు భద్రతను ఇవ్వగలము, అని శ్రీ రాజ్నాథ్ సింగ్ అన్నారు.

దేశ అవసరాలకు సంబంధించిన అనేక విషయాలకు పరిష్కారం కనుగోనడంలో ప్రభుత్వం విఫలమైనది, దాని దౌత్య విఫలాలను కప్పిపుచ్చేందుకు పేలవమైన ప్రకటనలు చేస్తున్నది, అని అంటూ, సరబ్జిత్ కుటుంబానికి విరివిగా సహాయ సహకారాలు, ఆర్థిక సహాయమును కల్పించాలని ఆయన డిమాండు చేసారు.

**(ఓం ప్రకాష్ కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి